M. Reg. No. 3152.

21-7-50 శుక్రవారము

జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 22 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 29



# రంగాగారి అభ్యర్థిత్వం

గతవారం మేము సూచించినట్లుగానే, రంగాగారు కాంగ్రెస్ అధ్యక్షస్థానానికి పోటీ చేస్తారని, చాల రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నవని ఢిల్లీనుండి వార్త వచ్చింది. విజయీభవ!

# ఇప్పటి మద్రాసు మంత్రివర్గం ఒక్కనిముసమైనా అధికారంలో ఉండతగదట!

## శాసనసభ్యులలో సామరస్యం సాధించుటకు కృషి జేస్తున్న ప్రకాశంపంతుల ఉద్ఘాటన

శ్రీ ప్రకాశంపంతులుగారు 17 తేది రాత్రి నెల్లూరువచ్చి 19 తేది ఉదయం వెంకటగిరి, సూళ్లూరుపేట మీదుగా మద్రాసు వెళ్ళారు. మా ప్రతినిధి నెల్లూరులో వారిని కలుసుకొని కొన్ని ప్రశ్నలు వేశారు. ఆ ప్రశ్నలు, వాటికి వారిచ్చిన సమాధానాలు యీదిగువ యిస్తున్నాము.

—సంపాదకుడు.

ప్రశ్న: మీరు నెల్లూరుకు ఏ పని మీద వచ్చారు? ఇచ్చట ఎవరెవర్ని కలుసుకొన్నారు?

జవాబు: శాసనసభ్యుల మధ్యసామరస్యాన్ని సాధించే కృషిలో యిచ్చటకొచ్చాను. నెల్లూరులో రాఘవయ్యలేడు. సుబ్బరామరెడ్డిగారి కోసం నేను బుచ్చికిపోతే, ఆయన నెల్లూరుకు వచ్చాడు. పెరుమాళ్లనాయుడుగారికోసం కందుకూరు వెళ్ళితే ఆయన కటకపడలేదు. తిరిగి వెళ్లుతున్నాను.

ప్ర: మీ సామరస్యకృషి కేవలం శాసనసభ్యులలోనేనా, లేక కాంగ్రెస్ సంఘాలలో కూడానా?

జ: ఒక్క శాసనసభ్యుల లోనే.

ప్ర: 1951 లో క్రొత్త ఎన్నికలు జరుగబోతున్నవిగదా. ఎక్కువగా యీ అసెంబ్లీవుంటే ఆరునెలల కాలం వుంటుంది. యీ లోపుగ వీరిలో సామరస్యంతెచ్చి సాధించేదేమున్నది. క్రొత్త శాసనసభ్యులువస్తే ప్రజలకు సన్నిహితులుగా వుంటారుగదా?

జ: అవినయం పటేలువకుగు. మొన్న 9 తేది ప్రాసిన జాబులోకూడా నీ సామరస్యకృషి కొనసాగిస్తుండమని వెంటనే వ్రాశాడు.

ప్ర: పటేలు మాకు అందుబాటులోలేడు, యిచ్చట యీ కృషి చేస్తున్నది మీరు, అందువల్ల మిమ్మల అడుగుతున్నాను.

జ: కాంగ్రెస్ సంఘాలలోకూడా సామరస్యం పెంపొందించాలనే యిదివరకు ప్రయత్నిస్తుండినాను. కానీ, యీ పంచాయితీ ఎన్నికలలో కూడా వారు (అంటే మంత్రివర్గంవారని ఆయన అభిప్రాయం) అన్యాయాలుచేసి, వాటిని పట్టుకోవాలని ప్రయత్నం చేశారు. కోర్టులు న్యాయం కలుగచేసుకొంటామనుకొంటే, కాంగ్రెస్ కార్యవర్గం తద్వ్యతిరేకంగాతీర్మానించింది.

ప్ర: శాసనసభ్యులలో సామరస్యమంటే మీ ఉద్దేశ్యమేమి? సామరస్యంవల్ల కలుగగల ఫలితమేమి?

జ: సామరస్యమంటే నిర్వచించమంటావా? అని నవ్వుతూ సామరస్యమంటే ఎక్కడనుండో పూడిపడేపండుగాదు. అధికారికతినేదానికి, కొను గోలుచేయడానికి అందుబాటులో వుండేదిగాదు అన్నారు.

ప్ర: నాకు 'సామరస్యం' అన్న పదానికి నిర్వచనంగాదు. ఈ సామరస్యం, మంత్రివర్గాన్ని పునర్నిర్మించడానికేనా?

జ: ఆ సంగతి పటేల్ను అడుగు, వాడు తెలియదు. నన్ను వ్యక్తిగతంగా చెప్పమంటే యీ మంత్రివర్గం ఒక్కనిముసంగూడా అధికారంలో వుండేదానికి అర్హతలేదని నా అభిప్రాయం. ఇదే నేను యిదివరకటినుండి చెప్తున్నాను. కాని నా మాటకు విలువేముంది?

ప్ర: గోపాలరెడ్డిగారిని కలుసుకొన్నారా?

జ: లేదు: నేను కలుసుకొనను. మంత్రిగావుండే వాడినెవ్వరినీ కలుసుకోదలచలేదు.

—కొరకు 9 వ పేజీలో



# నెల్లూరుజిల్లాలో కమ్యూనిష్టుల ఇళ్ల గాలింపు

## బిట్రగుంటలో ఒక అండర్‌గ్రౌండు కమ్యూనిష్టు అరెస్టు

నెల్లూరు జిల్లాలో 16 తేది కమ్యూనిష్టుల గాలింపు జరిగింది.

జిల్లా అంతటా అన్ని తాలూకాలలో కమ్యూనిష్టులనే అనుమానంగల వ్యక్తుల యిళ్లన్నీ సోదా చేసి, కొందరు వ్యక్తులను పట్టుకొన్నారు.

నెల్లూరు టవునులో వకీలు అనంతరామయ్య 'ఆంధ్ర ముస్లిం' ఎడిటర్ ఇస్మాయిల్, అరిగల సుబ్బరామయ్య, కాలేజి విద్యార్థి పి. వి. రంగారెడ్డి (కడప) ఆదంఖాన్ బిల్డింగ్సు, గిద్దలూరు వెంకటయ్య, డాక్టరు రామచంద్రారెడ్డి కాంపౌండరు రహీమ్, ప్రభాత ప్రెస్ ప్రొప్రయిటరు వేల్చూరు రామానుజాలుశెట్టి వేలూరు రామనాథం యిళ్ళను సోదాచేశారు. ఇస్మాయిల్ యింట్లోమాత్రం కొన్ని కమ్యూనిస్టు సాహిత్యాలను పట్టుకొన్నారని, అందులో 1949 లో నెల్లూరు జిల్లాలో కమ్యూనిస్టు కార్యకలాపాలు, పార్టీ ఆర్థిక పరిస్థితి, తమకెవరు ద్రోహంచేస్తున్నది మొదలు అనేక విషయాలు వుండినవని తెలుస్తున్నది. ఇస్మాయిల్ కమ్యూనిస్టుపార్టీకి యిచ్చిన రాజీనామా నకలుగూడా దొరికిందట.

అరిగెల సుబ్బరామయ్య, పి. వి. రంగారెడ్డి జి. వెంకటయ్య, రహీమ్‌లను ఆవాడు విచారణనిమిత్తం పట్టుకొని, 19 తేది రాత్రి అరెస్టు చేశారు.

# ముఖ్య వార్తలు

### డాంగే విడుదల

ప్రముఖ కమ్యూనిస్టు డాంగేను బొంబాయి ప్రభుత్వం విడుదలచేసింది.

### మంత్రి రాజగోపాలాచారి

నిర్యాఖాలేని కేంద్రమంత్రిగా శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి పదవీస్వీకారించారు.

### పశ్చిమ గోదావరి దావా

కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తి పార్టీవారు హైకోర్టులోచేసిన దావాను ఉపసంహరించుకొన్నారు.

—కొరకు 9 వ పేజీలో

గూడూరు డివిజన్‌లో 12 మందిని యీ విధంగానే నిర్బంధించారట.

ఆత్మకూరు తాలూకాలో నిర్బంధించిన 12 మందిలో, నాపూరులో పాములపాటి నర్సయ్య, షేక్ మాలాసాహెబు, భోగసముద్రంలో సుంకి లక్ష్మీనర్సయ్య, సుంకి రామకృష్ణయ్య, పాడిబండ్ల పుల్లయ్యలను నిర్బంధించారట.

కోవూరు తాలూకాలో, మాచేగుంటలో కొల్లి కుదురు రాజగోపాలరెడ్డి, ఊటుకూరులో సుబ్బారావు, కాకేష, లేగుంటపాడులో నెల్లూరు వెంకురెడ్డి, కొల్లికుదురు దశరథరామిరెడ్డిగార్లను నిర్బంధించారట.

నాలుగు సంవత్సరాలనుండి పోలీసు కంటబడకుండా తిరుగుతుండిన, బిట్రగుంట రైల్వే లేబర్ నాయకుడు అక్కరాజు వెంకటకృష్ణయ్యను 16 తేది బిట్రగుంటలో, అతని యింటిలోనే అరెస్టు చేశారట.

కందుకూరు డివిజన్‌లో, ముఖ్యంగా దర్శి తాలూకాలోకూడా ఎక్కువ అరెస్టులు జరిగాయటగాని, పూర్తి వివరాలు లభ్యంకాలేదు.

ఒకసారి త్రాగి చూడండి

జయా  కాఫీ

జయా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు ★ నెల్లూరు

# పల్లెటూళ్ళు

## రాపూరు హైస్కూలు భవన ప్రారంభోత్సవం

రాపూరు హైస్కూలులో శ్రీ వేలూరు సంజీవప్పనాయుడు గారిచే కట్టించబడ్డ నూతన భవన ప్రారంభోత్సవం 15 తేది, శాసనసభ్యుడు శ్రీ కమతం షణ్ముఖంగారి అధ్యక్షతన, ప్రెసిడెంటు శ్రీ చెంచురామానాయుడు గారిచే జరుపబడింది.

ఈ ప్రారంభోత్సవానికి వుపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, జిల్లాబోర్డు సభ్యురాళ్లు రుక్మిణమ్మ, సుబ్బలక్ష్మమ్మ, సంజీవప్పనాయుడు ప్రభృతులు కూడా హాజరైరి.

షణ్ముఖంగారు రాపూరుతాలూకా ఆర్థికంగా చాలా వెనుకబడివున్నదని చెప్తూ శ్రీ సంజీవప్పనాయుడుగారి ఔదార్యమును శ్లాఘించిరి. హెడ్మాష్టరు ఒకనివేదిక సమర్పిస్తూ, స్కూలు అభివృద్ధికి తమతో సహకరించిన కమిటీసభ్యులకు కృతజ్ఞతను తెల్పుతూ, స్కూలుకు అత్యవసరంగా 4 ఎకరాలు ఆటస్థలం కావాలని తెల్పిరి.

హైస్కూలు కమిటీ సంజీవప్పనాయుడు, చెంచురామానాయుడుగార్లకు ప్యాగిత పత్రములను సమర్పించిరి.

తరువాత జిల్లాబోర్డు అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రస్తుతము జిల్లాలో హైస్కూళ్లసంఖ్య 26 కు పెరిగిందని, ప్రతిస్కూలునకు అన్నివిధములైన వసతులు కల్పించుటకు జిల్లాబోర్డుకు శక్తిలేదని, అందువల్ల ఏఏ తాలూకావారు ఆయాతాలూకాలలో నిధులుసేకరించి హైస్కూలు నభివృద్ధి పరచుకోవాలని సలహా యిచ్చిరి.

లేదవిద్యార్థులవిధి, మొదలగువాటికి తాసిల్దారువారు యీ క్రిందివారికల్ల విరాళాలు చేయించిరి: మలిరెడ్డి ఆదినారాయణరెడ్డి 500; వేలూరు ఈశ్వరయ్యనాయుడు 500; కొల్లు రమణయ్యశెట్టి, మహమ్మద్ సాహెబ్, మెంటా నారాయణశెట్టి, కూరుకరం పెంచలయ్య, మిరియాల లక్ష్మయ్యశెట్టి, పాచకన్న వెంకట్రామిరెడ్డి, కాల్వ రామిరెడ్డి గారలు తలా 200; నలమూరు వర్నారెడ్డి, బొల్లి చెంచునరసింహులుశెట్టి, దండోలు కిష్టారెడ్డిగార్లు తలా 100; వనజా సింగు 120; మెంటా చిన వెంకటరత్నంశెట్టి 75; మహమ్మద్ గౌస్ శేర్ 80; శెమిక్ష పెదసర్వరాజు 50 రూపాయలు విరాళములు చేసిరి.

—హా. వి.

---

చిత్రసమీక్ష

## బర్సాత్

★

ఏనాటికైనా కళా వికాసతలో భారతదేశం వెనుకడుగు వేయదని నిరూపించగల రమణీయ చిత్రం "బర్సాత్". ఫోటోగ్రఫీఅంటే ఏమిటో ఎలావుపయోగించితే మనం పాశ్చాత్యులనుమించి పోగలమో "బర్సాత్" ఋజువుపరుస్తుంది. అంతే కాదు, కళ్ళకు హాయినిచ్చి, హృదయాన్ని ఆనందంలో ముంచివేయుగల మనోహర ప్రకృతి దృశ్యాలు మనదేశంలో ఎన్నోవున్నాయనికూడా "బర్సాత్" తెలుపుతుంది. ప్రకృతిసౌందర్యాన్ని ఉపయోగించుకొని, సినిమా టెక్నిక్‌లో ప్రావీణ్యం ప్రదర్శించితే యెంతి చిన్నకథ అయినప్పటికీ, ఎంతో మధురమైనచిత్రంగా తయారుచేయవచ్చుని "బర్సాత్" తెలుపుతుంది.

ప్రాణ్, గోపాల్ ఇద్దరుస్నేహితులు. కాశ్మీరులో విహారంకోసం వచ్చారు. గోపాల్ డబ్బు ఖర్చుపెట్టితే దొరకని స్త్రీ లేదంటాడు. అవిధంగానే అనుభవిస్తాడు. ఆతన్ని ధనదల మలయ మారుతంతో పోల్చవచ్చు. కానీ యదార్థప్రేమధనంతో కావలెనని స్నేహితుడు ప్రాణ్ పలుమార్లు హెచ్చరించినా హేళనగా గ్రహిస్తాడు. అతడు కేవలం శారీరక సుఖంకోరి పరుగెత్తిన యువతి ఆతన్ని హృదయపూర్వకంగా ప్రేమించింది. ప్రియునికోసం ఎదురుచూస్తూ వేదనతో అంతులేని దీర్ఘపథములలో జీవితం గడుపుతుంటుంది. అతడామెహృదయాన్ని గ్రహించలేడు.

ప్రాణ్‌ను పేదకయువతి (రేష్మ) ప్రేమించింది. కానీ తండ్రినిరోధించగా యిల్లువదలి నదిదాటిపోతూ నదిలో కొట్టుకొనిపోయి ఒకమొరటు మనిషిపాలిటి చిక్కింది. వాడామెను పెళ్లిచేసుకోవాలని ప్రయత్నం చేస్తాడు. కానీ ప్రాణ్—గోపాల్ ఇద్దరూ కాపులోపోతూ కారును ప్రమాదంజరగటంవల్ల ప్రేమికులు ఒక్కచోట చేరటం జరుగుతుంది. తన్ను బలవంతపెడుతున్న 'రాక్షసుని' బారినుండి విముక్తురాలైన రేష్మ ప్రాణ్‌నుచేరి సుఖపడుతుంది. తన మిత్రుని జీవితములో జరిగిన అత్యద్భుత అనుభవం గోపాల్ హృదయాన్ని పూర్తిగా మార్చివేసింది. అన్నికాలాలు ఎడబాటులోముంచిన దీనురాలిని వెతుక్కుంటూ బయలుదేరాడు. కానీ రేష్మప్రక్కన గోపాల్ వుండగా ఆమెమూలి హృదయం బద్దలై మరణించింది. గోపాల్‌కు హృదయ పరివర్తనం కలిగి ప్రేయసీ కావలసివచ్చినప్పుడు అతనికి ఆమె మృత కళేబరం మాత్రమే లభిస్తుంది.

ఈ కథను అతి మనోహరంగా ప్రదర్శించాడు రాజ్ కపూర్. ఒక సుందర కావ్యాన్ని సృష్టించినట్లు నిర్మించబడింది 'బర్సాత్'. దర్శకత్వంలో భావౌన్నత్యం ప్రస్ఫుటమవుతున్నది. రాజ్ ఉత్తమ్ కోటికి చెందిన దర్శకులలో ప్రథమ శ్రేణిస్థానంలోకి చేరుకోదం గర్వించదగిన విశేషం.

"బర్సాత్" లోని ఇంకొక గొప్పవిషయం నటనా కౌశల్యం. ప్రతి నటీనటుడూ అద్భుతంగా నటించారు. ప్రేమనాథ్, నిమ్మి, కె. యస్. సింగ్ లను ముఖ్యంగా ఎక్కువగా ప్రశంసించవలసివుంటుంది. ప్రేమనాథ్ చాలా నేర్పుగా నిర్వహించాడు. కె. యస్. సింగ్ కూడా "ఫాల్" పాత్రను ఎంతో నేర్పుతో ప్రదర్శించాడు.

సంగీతం బాగుంది. టెక్నికల్ అంశాలన్నీ అతి శ్రద్ధతో, తెలివితో, ఔచిత్యంతో సమకూర్చారు. ప్రత్యేకంగా ఎడిటర్‌నుకూడా మెచ్చుకోవాలి.

ఒక్క వాక్యంలో చెప్పాలంటే, పాశ్చాత్య చిత్రాలలో ప్రపంచ ప్రఖ్యాతమైనవాటికి ఏమాత్రం తీసిపోకుండా, దేశదేశాలవారిచే మెప్పు పొందగలిగినంత నైపుణ్యంతో 'బర్సాత్' సృష్టించబడింది.

పైగా మంచిచిత్రాలు ప్రజాదరణను పొందుటకష్టమని వాదించేనిర్మాతలను ఓడించింది కూడా. బొంబాయిరాష్ట్రంలోనే ఇప్పటికి 14 లక్షలు సంపాదించిందంటే, హైదరాబాద్‌లో రజతోత్సవాలు జరిగాయంటే, ప్రతిచోటా విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నదంటే వేరే నిదర్శనం అక్కరలేదు. మొదట కొందరపడి యం. పి. ప్రభుత్వం నిషేధించినా తర్వాతనైనా నిషేధం తొలగించి మేలుచేసింది. 'బర్సాత్' చిత్రంలో వలెనే హృదయంగమమైన శిల్పనైపుణ్యంతో చక్కని ఇతివృత్తాలను నిర్మించగల సమర్థుడు రాజకపూర్ ఒక్కడేకాకూడదు. అట్టి సమర్థతకోసం ప్రతి నిర్మాతా కృషిచేయుటం అవసరం. అప్పుడే భారతీయ చిత్రకళ అనన్యంగా విరాజిల్లుతుంది.

—ఆమంచర్ల శేషగిరిరావు.

---


## నెల్లూరు క్రొత్తహాలులో 28—7—50 నుండి

* వైజయంతిమాల
* యస్. వరలక్ష్మి
* సి. హెచ్. నారాయణరావు
* సి. యస్. ఆర్. ఆంజనేయులు
* టి. ఆర్. రామచంద్రన్
* లలిత
* పద్మిని

నటించిన




రాజశ్రీ జీవితం విడుదల

ఇప్పుడుప్రదర్శింపబడుతున్న కేంద్రాలు

★

| | |
|---|---|
| విజయవాడ | : దుర్గాకళామందిరం |
| విజయనగరం | : ప్రభాత్ |
| విశాఖపట్టణం | : మినర్వా |
| కాకినాడ | : పూర్ణా |
| రాజమండ్రి | : మినర్వా |
| భీమవరం | : స్వామీజీ |
| ఏలూరు | : గోపాలకృష్ణా |
| తెనాలి | : శ్రీ వెంకటేశ్వర |
| గుంటూరు | : న్యూ బాంబే |
| వరంగల్లు | : విక్టరీ |
| సికిందరాబాద్ | : రాజేశ్వర్ |
| హైదరాబాదు | : సాగర్ |


Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvarist. Nellore.

